
సోన్ : ఇంటింటా ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు


నర్సాపూర్(జీ) : దర్యాపూర్‌లో బీఆర్ఎస్‌ను గెలిపిస్తామని మాట్లాడుతున్న దివ్యాంగుడు


దిలావర్‌పూర్ : మాడెగాంలో బీఆర్ఎస్ అభ్యర్థి తరఫున ప్రచారం చేస్తున్న నాయకులు

# ఇంద్రకరణ్‌రెడ్డిని ఆశీర్వదించండి

- నిర్మల్ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్
- ఊరురా ముమ్మరంగా ప్రచారం
- ప్రజల నుంచి అనూహ్య స్పందన

నిర్మల్ అర్బన్, నవంబర్ 18 : బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డికే మరో సారి పట్టం కట్టాలని నిర్మల్ మున్సిపల్ చైర్మన్ ఈశ్వర్ పేర్కొన్నారు. నిర్మల్‌లోని విశ్వనాథ్‌పేట్ కాలనీలో ప్రచారం నిర్వహించారు. మంత్రి ఇంద్ర కరణ్ రెడ్డి చేపట్టిన అభివృద్ధిని వివరిస్తూ కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**నిర్మల్‌లో..**

నిర్మల్ టౌన్, నవంబర్ 18 : నిర్మల్‌లోని గాంధీచౌక్, సోమార్‌పేట్ కాలనీలో స్థానిక కౌన్సిలర్ మేడారపు అపర్ణ ప్రదీప్ అల్లోల గెలుపు కోసం ఇంటింటా ప్రచారం నిర్వహించారు. కాలనీలో ప్రతి ఇంటికెళ్లి మహిళలకు బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటు వేసి ఇంద్రకరణ్‌రెడ్డిని గెలిపించాలని అభ్యర్థించారు.


లక్ష్మణచాంద : చామన్‌పెల్లిలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మంత్రి కోడలు అల్లోల దివ్యారెడ్డి

**నర్సాపూర్(జీ)లో..**

నర్సాపూర్(జీ), నవంబర్ 18 : రాంపూర్, దర్యాపూర్ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుకు ఓటు వేసి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని భారీ ఆధిక్యతతో గెలిపించాలని కోరారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సూర నవీన్‌కుమార్, గ్రామ యూత్ అధ్యక్షుడు ప్రవీణ్, జీవన్‌రావ్, నారాయణ, నడిపొల్ల రవి, రాజు, ఇర్ఫాన్, ప్రణీత్, రాములు, ముత్యం, తమ్మల కిషన్ పాల్గొన్నారు.

**దిలావర్‌పూర్‌లో..**


నిర్మల్ అర్బన్ : విశ్వనాథ్‌పేట్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న నాయకులు

దిలావర్‌పూర్, నవంబర్ 18 : మాడేగాం, కదిలి గ్రామాల్లో కదిలి పాపహరేశ్వర ఆలయ చైర్మన్ వెంకట్‌రావు, సర్పంచ్ రాజు ప్రచారం చేవారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా గ్రామంలో ఇంటింటికీ తిరిగి మంత్రి చేపట్టిన అభివృద్ధి పనులను వివరించారు. కదిలి ఆలయ మాజీ చైర్మన్ సంబాజీ పటేల్ పాల్గొన్నారు.

**లక్ష్మణచాందలో..**

లక్ష్మణచాంద, నవంబర్ 18 : చామన్‌పెల్లి, లక్ష్మణచాంద, పీచర, ధర్మారం, రాచాపూర్, వడ్యాల్ తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. చామన్‌పెల్లి గ్రామంలో మంత్రి కోడలు అల్లోల దివ్యారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. లక్ష్మణచాందలో జడ్పీటీసీ ఒస రాజేశ్వర్ ఆధ్వర్యంలో నాయకులు, పీచర గ్రామంలో డీసీసీబీ వైస్ చైర్మన్ రఘునందన్ రెడ్డి, ధర్మారం గ్రామంలో సర్పంచ్ కుర్మ రాజారెడ్డి ఆధ్వర్యంలో గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. మండల బీఆర్ఎస్ ఇన్‌చార్జి, మంత్రి సోదరుడు అల్లోల సురేందర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల కన్వీనర్ కొరిపెల్లి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# క్రికెట్ టీమ్‌కు శుభాకాంక్షలు



శుభాకాంక్షలు తెలుపుతున్న చిన్నారులు

నిర్మల్ చైన్‌గేట్, నవంబర్,18: భారత క్రికెట్ టీమ్ ఫైనల్ విజయం సాధించాలని కోరుతూ నిర్మల్ పట్టణంలోని వాసవి స్కూల్ విద్యార్థులు క్రికెట్ ఆటగాళ్ల ముఖచిత్రాలు ధరించి వినూత్న రీతిలో శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి వరల్డ్ స్కూల్ ప్రిన్సిపాల్ శైనాజాయ్‌సన్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# స్టడీ మెటీరియల్ పంపిణీ

దిలావర్‌పూర్ నవంబర్ 18 : దిలావర్‌పూర్ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అదే గ్రామానికి చెందిన కొడే నవీన్ తన భార్య కోడే వినీల జ్ఞాపకార్థం శనివారం విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అందించారు.అనంతరం ప్రధానోపాధ్యాయుడు వెంకట నర్సయ్య మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు దృష్టిలో ఉంచుకోని యువకుడైన నవీన్ తర భార్య జ్ఞాపకార్థం 25 మంది విద్యార్థులకు ఉచితంగా స్టడీమెటీరియల్ అందించారని పేర్కొన్నారు. ఆయనను పాఠశాల ఉపాధ్యాయులు అభినందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యా యులు చంద్రశేఖర్, మమత, అరుంధతి, విమల విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్నికలను పకడ్బందీగా నిర్వహించాలి

- రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు అజీనాయక్, దీపక్

నిర్మల్ టౌన్, నవంబర్ 18 : నిర్మల్ జిల్లాలో ఈ నెల 30 న జరుగనున్న పోలింగ్, వచ్చే నెల 3 న జరగనున్న కౌంటింగ్‌ను ఎన్నికల నిబంధనలు పాటిస్తూ పూర్తి అవగాహనతో నిర్వహించాలని రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు అజీనాయక్, దీపక్ పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ కార్యాల యంలో ఎన్నికల నిర్వహణపై జిల్లా అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పోలీసు, రెవెన్యూ, ఇతర శాఖల అధికారులు పోలింగ్ సిబ్బంది సమన్వయంతో పనిచేసి ప్రజాస్వామ్య పద్ధతిలో ఎన్నికలు స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు కావాల్సిన సదుపాయాలను కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, ఎస్పీ ప్రవీణ్‌కుమార్, ఏఎస్పీ కాంతిలాల్ పాటిల్, డీఎస్పీ గంగారెడ్డి, అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

**కౌంటింగ్ కేంద్రాల పరిశీలన**

నిర్మల్ జిల్లా కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాలలో వచ్చేనెల 3 న జరుగనున్న ఎన్నికల కౌంటింగ్ కేంద్రాలను ప్రత్యేక పరిశీలకులు రవికుమార్ విక్రమ్, గోపాలకృష్ణ, లక్ష్మణ్ నింబర్గి కలిసి పరిశీలించారు. నిర్మల్, ఖానాపూర్, ముథోల్ నియోజకవర్గాల కౌంటింగ్ కోసం గట్టి భద్రత ఏర్పాట్లు చేపట్టాలని పేర్కొన్నారు. సీసీ కెమెరాలు, లైటింగ్, బారికేడ్లు, పార్కింగ్, అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమలో జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్, ఎస్పీ ప్రవీణ్‌కుమార్, అదనపు కలెక్టర్ కిశోర్‌కుమార్ పాల్గొన్నారు.


జిల్లా అధికారులకు సూచనలిస్తున్న అధికారులు

**అధికారులకు శిక్షణ**

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఈవీఎం పని తీరుపై సెక్టర్ అధికారులకు శనివారం నిర్వహించిన శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆశీష్ సంగ్వాన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎన్నికల పోలింగ్, బ్యాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, తదితర అంశాలపై శిక్షణను ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.



# తుల్జాపూర్‌కు భక్తుల పాదయాత్ర

భైంసా, నవంబర్, 18 : భైంసాలోని గుజిరిగల్లికి చెందిన లఖన్ మహారాజ్ ఆధ్వర్యంలో శనివారం తుల్జాపూర్‌కు పాదయాత్రగా వెళ్లారు. ఉదయం 5 గంటలకు భైంసా ప్రధాన రహదారుల మీదుగా తుల్జాపూర్‌కు వెళ్లారు. ఇందులో మహిళలు, తదితరులు ఉన్నారు.

← పాదయాత్రగా వెళ్తున్న భక్తులు

# నేడు ఉయ్యాల సేవ

నిర్మల్ అర్బన్, నవంబర్ 18 : నిర్మల్‌లోని అతి ప్రాచీన ఆలయమైన దేవరకోట లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో ఆదివారం సాయంత్రం 6 గంటలకు ఊంజల్ (ఉయ్యాల) సేవ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ ఆమెడ శ్రీధర్ తెలిపారు.